Date: 21-04-2022

# పత్రికా ప్రకటన

కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ వారు AP HRDI వారి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్స్ అందరికీ మూడు రోజుల ఓరియంటేషన్ వర్క్ షాప్ & క్యాప్ స్టోన్ ఫర్ మున్సిపల్ కమిషనర్స్ వర్చువల్ 2వ రోజు భాగంగా M A & U D డిపార్ట్మెంట్ మినిస్టర్ శ్రీ ఆదిమూలపు సురేష్ గారు పాల్గొన్నారు. మంత్రివర్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆలోచనా విధానాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల అన్నింటిలో ప్రజలకు ఉపయోగపడే విధంగా వినూత్నమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా వార్డు సచివాలయం వ్యవస్థ, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్, Tidco గృహాలు, స్మార్ట్ సిటీలు మరియు మెప్మా ద్వారా చేస్తున్న కార్యక్రమాలని మున్సిపల్ కమిషనర్లు కొత్తగా ఏర్పాటు చేసిన 26 జిల్లాలో గల జిల్లా ప్రధాన కేంద్రాలలో కూడా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని, డిసెంబర్ నాటికి లబ్దిదారులకు 2.62 లక్షల Tidco గృహాలు అందజేస్తామని తెలియజేశారు. ఈరోజు క్లాప్ స్టోన్ వర్క్ షాప్ లో భాగంగా ట్రాన్స్పోర్టేషన్, మొబిలిటీ, అర్బన్ ఫైనాన్స్, గవర్నెన్స్, ఇన్ఫర్మేషన్ సిస్టం, ఎన్విరాన్మెంట్ స్టెబిలిటీ తదితర అంశాలపై విజయవాడ, గుంటూరు, తాడేపల్లి, మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్, తిరుపతి, రాజమహేంద్రవరం, నెల్లూరు, కర్నూలు తదితర కమిషనర్లు వారి యొక్క విధానాలను వర్క్ షాప్ లో తెలియజేయడం జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి C&DMA శ్రీ ప్రవీణ్ కుమార్ IAS మాట్లాడుతూ మంత్రివర్యులు చెప్పిన విధంగా Tidco హౌసింగ్, క్లాప్, స్మార్ట్ సిటీస్, అక్రమ కట్టడాలు, నగరాల సుందరీకరణ వంటి తదితర అంశాలపై ప్రణాళికలను సిద్ధం చేసి వాటికి అనుగుణంగా అమలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో స్వచ్ఛ ఆంధ్ర MD సంపత్ కుమార్ IAS, తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు

Sd/- Praveen Kumar, IAS

పురపాలక శాఖ ఆంధ్ర ప్రదేశ్

for Commissioner and Director